భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవాలి



భూంపల్లిలో విద్యార్థులతో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), ఫిబ్రవరి 22: విద్యార్థులు ఉన్నత చదువు అభ్యసించి భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కోరారు. శనివారం అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని భూంపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్వయం పాలన దినోత్సవాన్ని జరుపుకొన్నారు. ఈ కార్యక్రమానికి బక్కి వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. చదువు ఉంటేనే సమాజంలో గౌరవ మర్యాదలు దక్కుతాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అనుభవజ్ఞులకు ప్రాధాన్యత ఇవ్వాలి

మాట్లాడుతున్న హరిప్రసాద్

గజ్వేల్, ఫిబ్రవరి 22: అనుభవజ్ఞులైన వారికే ఎమ్మెల్సీ ఎన్నికల్లో అవకాశం కల్పించాలని, ధనప్రవాహంతో ప్రచారంచేస్తున్న వారికి బుద్ధిచెప్పాలని బీసీ కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. శనివారం గజ్వేల్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థి విద్యను వ్యాపారంగా చేసి కోట్లాది రూపాయలు సంపాదించి ఎన్నికల్లో పోటీ చేస్తున్నాడన్నారు. రాజకీయ అనుభవజ్ఞుడైన బీసీ నేత రవీందర్‌సింగ్ కరీంనగర్ మేయర్‌గా పని చేసిన సమయంలో రూపాయికే అంత్యక్రియలు, నల్లా కనెక్షన్ అమలు చేసి ప్రజలకు న్యాయం చేశారని గుర్తుచేశారు. సమావేశంలో బీసీ సంఘాల నాయకులు అనిల్‌గౌడ్, శివకుమార్, అశోక్, సంపత్, అరుణ్ పాల్గొన్నారు.

జాలపల్లిలో ఇసుక డంపు స్వాధీనం

ఇసుక డంపును స్వాధీనం చేసుకున్న ఎస్సై షేక్ మహబూబ్

మద్దూరు (ధూళిమిట్ట), ఫిబ్రవరి 22: ధూళిమిట్ట మండలంలోని జాలపల్లిలో అక్రమంగా డంపు చేసిన ఇసుకను శనివారం టాస్క్‌ఫోర్స్, మద్దూరు పోలీసులు సంయుక్తంగా స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై షేక్ మహబూబ్ మాట్లాడుతూ గ్రామంలోని జాలపల్లి హన్‌మాన్ టెంపుల్ వద్ద తుపాకుల శ్రీనివాస్, పోతన యాదగిరి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా 20 టన్నుల ఇసుకను డంపు చేసినట్లు తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు దాడులు నిర్వహించి, డంపును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.అక్రమంగా ఇసుక రవాణా చేసినా, డంపు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

మున్సిపల్ భవనంలోకి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

పాత మున్సిపల్ కార్యాలయంలోకితరలిస్తున్న సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం సామగ్రి

హుస్నాబాద్‌టౌన్, ఫిబ్రవరి 22: అద్దె భవనంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయం ఎట్టకేలకు సర్కారు భవనంలోకి మారుతున్నది. సర్కారు భవనాలు ఖాళీగా ఉన్నప్పటికీ పలు ప్రభుత్వశాఖలు అద్దెభవనంలో కొనసాగుతుండటంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్న తీరుపై నమస్తే తెలంగాణలో సర్కారు సార్లదృష్టిసారించండి అంటూ జనవరి 2వ తేదీన ప్రత్యేక కథనం వచ్చింది. దీనిపై ఎట్టకేలకు ప్రజాప్రతినిధులు చొరవతీసుకుని హుస్నాబాద్‌లోని పాత మున్సిపల్ కార్యాలయంలోకి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాన్ని తరలించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. మున్సిపల్ నుంచి అనుమతి ఇవ్వడం జరిగిందని, అద్దెఎంత చెల్లించాలనేదానిపై ఆర్‌అండ్‌బీ శాఖ నుంచి ప్రతిపాదనలు సైతం వెళ్లాయని మున్సిపల్ కమిషనర్ టి. మల్లికార్జున్‌గౌడ్ తెలిపారు. శనివారం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి సంబంధించిన సామగ్రిని పాతమున్సిపల్ కార్యాలయంలోకి వివిధ వాహనాల్లో తరలించారు. మార్చి నుంచి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ సేవలు ఇందులోఅందుబాటులోకి తీసుకువచ్చేందుకు ఆశాఖ అధికారులు పనులు నిర్వహిస్తున్నారు. మున్సిపల్ భవనంలోకి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం తరలించడంపై పట్టణ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

రాజమల్లయ్యకు అభినందనల వెల్లువ



రాజమల్లయ్యను అభినందిస్తున్న నాయకులు

హుస్నాబాద్‌టౌన్, ఫిబ్రవరి 22: సహజంగా పుట్టినరోజు అంటే కేక్ కటింగ్‌తో పాటు విందువినోదాల్లో మునిగితేలుతున్న ఈ రోజుల్లో ఆరోగ్యాన్ని పంచే పదికిలోమీటర్ల మేర పరుగులు చేసి శభాష్ అనిపించుకున్నాడు రాజమల్లయ్య. హుస్నాబాద్ పట్టణానికి చెందిన పీడీ బూట్ల రాజమల్లయ్య పుట్టినరోజు, పెండ్లి రోజును పురస్కరించుకుని ఆరోగ్యాన్ని మెరుగు పర్చే విధంగా 10,21కే పరుగులు చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు. శనివారం 55వ పుట్టినరోజును పురస్కరించుకుని హుస్నాబాద్‌లోని గాంధీచౌరస్తా నుంచి పదికిలోమీటర్ల మేర పరుగులు చేసి ఆరోగ్యానికి మించిన ఆనందం లేదని నిరూపించాడు. ఈ సందర్భంగా బూట్ల రాజమల్లయ్యను జిల్లా గ్రంథాలయ సంస్థచైర్మన్ కేడం లింగమూర్తి సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారుడు ఎండీ హసన్, మాజీ కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, 87మిత్రమండలికి చెందిన పెరుమాండ్ల శ్రీనివాస్, కానుగుల మోహన్ పూదరి వరప్రసాద్, బత్తుల రవీందర్, పూదరి రమేశ్ పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

చేర్యాల, ఫిబ్రవరి 22 : కాంగ్రెస్ సర్కారు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల పై యువత ఉద్యమించాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే పల్లా నివాసంలో శనివారం బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు ఆకుల రాజేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో యువజన విభాగం నాయకులు కలిసి తిరుపతి ప్రసాదాన్ని అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించేందుకు యువజన విభాగం నాయకులు కృషి చేయాలన్నారు.బీఆర్ఎస్ యువతకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల అన్ని వర్గాలు ఇబ్బందులు పడుతున్నాయన్నారు.బీఆర్ఎస్ సోషల్ మీడియా విభాగం మండల అధ్యక్షుడు బంగారిగళ్ల కిరణ్,యూత్ నాయకులు పొరెడ్డి నవీన్, గొనేపెల్లి మహేశ్, జంగని మహేశ్, పండగ రమేశ్, తోట రవి, చీర్ల నర్సింహులు, బంగారి సంపత్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పల్లాను కలిసిన బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు రాజేష్‌గౌడ్ తదితరులు

'యువ ఉత్సవ్ -2025'ను విజయవంతం చేయాలి

యువజన ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరిస్తున్న అదనపు కలెక్టర్ గరిమాఅగర్వాల్

సిద్దిపేట, ఫిబ్రవరి 22: జిల్లాస్థాయి యువ ఉత్సవ్-2025ను విజయవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ కోరారు. శనివారం యువ ఉత్సవ్‌లో భాగంగా కలెక్టరేట్‌లో జిల్లా విద్యాధికారి, ఇతర శాఖల అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. విద్యాశాఖతో పాటు ఇతర అధికారులు సమన్వయంతో కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. సెన్స్ మేళాలో భాగంగా వివిధ రంగాల్లో వినూత్న ప్రాజెక్టులపై దృష్టి పెట్టాలన్నారు. 15 నుంచి 29 ఏండ్ల వయసు గల వారు రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా ప్రచారం చేయాలన్నారు. అనంతరం ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో జిల్లా యువజన అధికారి రంజిత్ రెడ్డి, విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి, రవికుమార్ పాల్గొన్నారు.

సకాలంలో రుణాలు అందించాలి

స్వయం సహాయక బృందాల సభ్యులకు బ్యాంకు లింకేజీ రుణాలను సకాలంలో అందించాలని అదనపు కలెక్టర్ గరిమాఅగర్వాల్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి సెర్ప్, మెప్మా ఉద్యోగుల సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ. 895.61కోట్ల రుణాలు అందించాల్సి ఉండగా, రూ. 831.98 కోట్ల రుణాలు అందించినట్లు తెలిపారు.మార్చి ఏడో తేదీలోపు రూ. 63.62 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు అందించాలన్నారు. సమావేశంలో డీఆర్డీవో జయదేవ్‌ఆర్యా, ఎల్‌డీఎం హరిబాబు, డీఎంసీ పీడీ హనుమంతరెడ్డి పాల్గొన్నారు.

నిరుపేద వధువుకు చేయూత

సిద్దిపేట టౌన్, ఫిబ్రవరి 22: నిరుపేద వధువు పెండ్లికి సిద్దిపేట వాసవి క్లబ్ చేయూతనిచ్చింది. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు మురంశెట్టి కుమార్ మాట్లాడుతూ.. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సమన్వయకర్త పుల్లూరి శివకుమార్ సహకారంతో పేద వధువు వీణ పెండ్లికి 50 కిలోల బియ్యం అందించామన్నారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు గంప కృష్ణమూర్తి, శశాంక్, రాజేంద్రప్రసాద్, హరికిరణ్, వనిత క్లబ్ అధ్యక్షురాలు మంజుల, నాగరాణి, రూప, వీరేశం, సత్యనారాయణ, రమేశ్, దామోదర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆపదలో స్నేహ హస్తం

రాజుకు సాయం అందజేస్తున్న స్నేహితులు

సిద్దిపేట టౌన్, ఫిబ్రవరి 22 : పట్టణంలో బజరంగ్ అల్లం టీ హోటల్ నిర్వాహకుడు అల్లందరాజు బ్రెయిన్ ట్యూమర్ వ్యాధి బారినపడ్డాడు. ఈవిషయం తెలుసుకున్న రాజు క్లాస్‌మేట్స్ చలించారు. అందరూ డబ్బులను పొగు చేసి రూ. 33 వేలను శనివారం రాజుకు అందించి కష్టాల్లో స్నేహితుడికి బాసటగా నిలిచారు.

విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు సమావేశం

నంగునూర్, ఫిబ్రవరి 22 : మండలంలోని అక్కేనపల్లి ఆదర్శ పాఠశాలలో విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు సమావేశం శనివారం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు రామస్వామి, ప్రిన్సిపాల్ జానయ్య హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్,ఉపాధ్యాయులు పవన్‌కుమార్,ప్రభాకర్,రజని పాల్గొన్నారు.

నేడు మల్లన్న ఆరో ఆదివారం

చేర్యాల, ఫిబ్రవరి 22 : కొమురవెల్లి బ్రహ్మోత్సవాల్లో నేడు ఆరో ఆదివారం కావడంతో రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు భారీగా తరలిరానున్నారు. వరంగల్, మెదక్, కరీంనగర్, నిజామాబాద్ తదితర పూర్వ జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో రానున్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. కొమురవెల్లి క్షేత్రానికి తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకోవడంతో పాటు మొక్కులు చెల్లించుకోనున్నారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ కుటుంబ సభ్యులతో కలిసి మల్లన్నను దర్శించుకోనున్నారు. భక్తులు మల్లన్నకు బోనం సమర్పించి పట్నం వేసి మొక్కులు చెల్లించుకోనున్నారు. మరికొందరు భక్తులు మల్లన్నను దర్శనం చేసుకొని, మల్లన్న గుట్ట పైన ఎల్లమ్మకు బోనం సమర్పించనున్నారు. మల్లన్న క్షేత్రంలో మొక్కుల అనంతరం కొండపోచమ్మ, నల్లపోచమ్మ ఆలయాలకు తరలివెళ్లి అక్కడ బోనాలను అమ్మవార్లకు సమర్పించనున్నారు. కొమురవెల్లి మల్లికార్జున స్వామిదర్శనం కోసం వచ్చే భక్తుల కోసం అన్ని వసతులు కల్పిస్తున్నామని మల్లన్న ఆలయ ఈవో రామాంజనేయులు తెలిపారు.

విద్యార్థులకు కంప్యూటర్ విద్య అవసరం

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ప్రతాప్‌రెడ్డి

చేర్యాల, ఫిబ్రవరి 22: విద్యార్థులకు కంప్యూటర్ విద్య అవసరమని ఎన్ఆర్ఐ పెడతల ప్రతాప్‌రెడ్డి అన్నారు.పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు కోసం ఎన్ఆర్ఐ ప్రతాప్‌రెడ్డి బాలమణిరెడ్డి దంపతులు 10 న్యూ మోడల్ కంప్యూటర్లను విరాళంగా అందించి శనివారం ల్యాబ్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎన్ఆర్ఐ ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ కంప్యూటర్ ల్యాబ్ భవిష్యత్‌లో పిల్లల ఉపాధి కోసం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కళాశాలలో గ్రంథాలయం నిర్మించేందుకు తనవంతు రూ.లక్ష విరాళంగా అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాల బృందం ఎన్ఆర్ఐ దంపతులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.ప్రణీత, కంప్యూటర్ ల్యాబ్ ఇన్‌చార్జి డి.నరేశ్‌కుమార్, ముస్త్యాల సర్పంచ్ ఎల్లారెడ్డి, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

మద్దూరు: బైరాన్‌పల్లిలో..

కొండపాక: దుద్దెడలో స్వమంపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, టీచర్లు

మద్దూరు(ధూళిమిట్ట), ఫిబ్రవరి 22: ధూళిమిట్ట మండలంలోని బైరాన్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం లక్ష్మారెడ్డి, టి.యాదగిరి, వివేకానందం, సీహెచ్. సురేశ్ పాల్గొన్నారు.

దుద్దెడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో...

కొండపాక(కుకునూరుపల్లి), ఫిబ్రవరి 22 : కొండపాక మండలంలోని దుద్దెడ ప్రభుత్వ ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకొన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. అనంతరం పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు పి. యాదగిరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులంతా తమ అనుభవాలను పంచుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

రాయపోల్‌లో...

రాయపోల్, ఫిబ్రవరి 22 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి సత్యనారాయణరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాయపోల్ మండలం బేగంపేట ఉన్నత పాఠశాలలో...

బేగంపేట ఉన్నత పాఠశాలలో...

మండలంలోని బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్వయం పాలన దినోత్సవాన్ని జరుపుకొన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి సత్యనారాయణరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు అంజిరెడ్డి, ఉపాధ్యాయులు, సీఆర్‌పీలు యాదగిరి, స్వామి పాల్గొన్నారు.

రంజాన్ ఏర్పాట్లపై సమీక్ష

సిద్దిపేట, ఫిబ్రవరి 22: జిల్లాలో రంజాన్ నెల ప్రారంభం నుంచి పండుగ వరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ అధికారులను ఆదేశించారు. రంజాన్ పండుగ ఏర్పాట్లపై ఆయన అధికారులతో కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం మసీద్ పరిసరాల్లో శానిటైజేషన్ పనులు చేయించాలని అధికారులకు సూచించారు. కోతలు లేకుండా విద్యుత్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మసీదుల వద్ద హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యాధికారి పల్వాన్ కుమార్‌కు సూచించారు. ఆర్డీవోలు సదానందం, చంద్రకళ, ఏసీపీలు మధు, పురుషోత్తం, సతీశ్, డీపీవో దేవకీదేవి, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

మాట్లాడుతున్న సీఐ శ్రీనివాస్

హుస్నాబాద్, ఫిబ్రవరి 22: సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సీఐ శ్రీనివాస్ సూచించారు. శనివారం హుస్నాబాద్‌లోని కస్తూర్బాగాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలలో మహిళల చట్టాలు, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాల వల్ల బ్యాంకుల్లో దాచుకున్న డబ్బు మాయమయ్యే ప్రమాదం ఉందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణలో చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలన్నారు. ఎవరైనా గుర్తుతెలియని వ్యక్తులు సంచరించినప్పుడు, వేధింపులకు గురిచేసినప్పుడు వెంటనే షీటీమ్‌కు సమాచారం అందించాలని సూచించారు. సోషల్ మీడియా వల్ల కలిగే నష్టాలు, చెడుస్నేహాల వల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మమత, ఉపాధ్యాయులు, షీటీమ్ సభ్యులు సదయ్య, ప్రశాంతి, కృష్ణ, విద్యార్థినులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోళ్లపై విచారణ జరిపించాలి

ఆర్డీవో కార్యాలయంలో అధికారికి వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

హుస్నాబాద్, ఫిబ్రవరి 22: పత్తి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో అక్రమాలు చోటుచేసుకొని లక్షలాది రూపాయల అవినీతి జరిగిందని, ఈ అంశంపై పూర్తి స్థాయి విచారణ జరిపించాలని బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం పత్తి కొనుగోళ్లపై విచారణ జరిపించాలని హుస్నాబాద్ ఆర్డీవోకార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటి వరకు లక్షా79వేల క్వింటాళ్ల పత్తిని 9,600 మంది రైతుల నుంచి కొనుగోలు చేశారని, ఇందులో ఎక్కువ శాతం బోగస్ రైతుల పేర్లతో అమ్మినట్లు ఆరోపణలు ఉన్నందున వెంటనే విచారణ జరిపించాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గాల్‌రెడ్డి, లక్ష్మణ్, సునీత పాల్గొన్నారు.

డెలివరీ డాట్‌కాం కార్యాలయంలో చోరీ

గజ్వేల్, ఫిబ్రవరి 22: పట్టణంలోని జాలిగామ బైపాస్ రోడ్డులో ఉన్న డెలివరీ డాట్‌కాం కార్యాలయంలో దొంగలు నగదును అపహరించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం పట్టణంలో పార్సిల్స్‌ను డోర్ డెలివరీ చేయగా వచ్చిన డబ్బులను డాట్ కార్యాలయంలోని బీరువాలో పెట్టి సిబ్బంది ఇంటికి వెళ్లారు. శనివారం ఉదయం విధుల్లోకి వచ్చిన సిబ్బంది కార్యాలయం వద్దకు వచ్చారు. అందులోని బీరువాను ఎత్తెళ్లిన దొంగలు కొద్దిదూరంలో బయటపడేసి అందులోని లక్షకుపైగా నగదును దొంగిలించినట్లు తెలిపారు. కార్యాలయంలో ఎలక్ట్రానిక్ వస్తువులను ధ్వంసం చేయడంతో పాటు పార్సిల్స్‌ను చిందరవందరగా పడేశారు. కార్యాలయ సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు క్లూస్ టీం ద్వారా వేలిముద్రలు సేకరించారు. అడిషనల్ సీఐ ముత్యంరాజు చోరీ జరిగిన ప్రాంతాన్ని పర్యవేక్షించి వివరాలు తెలుసుకున్నారు.

అగ్గి తెగులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

తొగుట, ఫిబ్రవరి 22: పొట్ట దశకు వస్తున్న వరిపొలాలనికి అగ్గి తెగులు రాకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున సూచించారు. శనివారం మండలంలోని పెద్దమాసాన్‌పల్లిలో వరి పొలాలను ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు సస్యరక్షణ చర్యలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

వార్షిక పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చాలి

ఆటపాటలతో సందడి చేస్తున్న విద్యార్థినులు

మద్దూరు(ధూళిమిట్ట), ఫిబ్రవరి 22: మద్దూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ప్రిన్సిపాల్ సురేశ్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ సర్పంచ్ కంఠారెడ్డి జనార్దన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాబోయే వార్షిక పరీక్షలో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం విద్యార్థినులు ఆటపాటలతో సందడి చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

నేడు గురుకుల ప్రవేశ పరీక్ష

చేర్యాల, ఫిబ్రవరి 22: జిల్లావ్యాప్తంగా 10 పరీక్షా కేంద్రాల్లో ఉమ్మడి గురుకుల ప్రవేశ పరీక్ష ఆదివారం ఉదయం 11నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సొసైటీ జిల్లా కోఆర్డినేటర్ లింగాల పుల్లయ్య శనివారం ప్రకటనలో తెలిపారు. 5,6,7,8, తొమ్మిది తరగతులకు పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు 9గంటలకు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని 10గంటలకు పరీక్ష కేంద్రంలోకి అనుమతి ఇస్తారన్నారు. విద్యార్థులు పాస్‌పోర్టు సైజ్ ఫొటో, పరీక్ష ప్యాడ్, బ్లాక్,బ్లూ కలర్ పెన్నులు, ఆధార్ కార్డు వెంట తీసుకురావాలన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

ఎల్లమ్మ ఆలయంలో సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న సీఐ లతీఫ్,ఎస్సై రఘుపతి

రాయపోల్, ఫిబ్రవరి 22: మండలంలోని రామారంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుకా ఎల్లమ్మ ఆలయంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను తొగుట సీఐ షేక్ లతీఫ్, రాయపోల్ ఎస్సై విక్కుర్తి రఘుపతి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంపై వారు అభినందించారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అరికట్టవచ్చన్నారు. కార్యక్రమంలో గ్రామ గౌడ సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బైక్ దొంగ రిమాండ్

సిద్దిపేట టౌన్, ఫిబ్రవరి 22: అంతర్ జిల్లా బైక్ దొంగను సిద్దిపేట టూటౌన్ పోలీసులు పట్టుకొని ఐదు వాహనాలను స్వాధీనం చేసుకొని శనివారం జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. సిద్దిపేట ఏసీపీ మధు వివరాలు వెల్లడించారు. దుబ్బాక మండలం రాజక్కపేటకు చెందిన ఆస సుదర్శన్ గతంలోనేరాలకు పాల్పడి జైలు జీవితాన్ని అనుభవించాడు. ఇటీవల జైలు నుంచి వచ్చి సిద్దిపేట వన్‌టౌన్, టూటౌన్, త్రీటౌన్, హైదరాబాద్ అల్లాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ద్విచక్ర వాహనాలను దొంగిలించాడు. సిద్దిపేట టెలికం నగర్‌కు చెందిన దయానందం తన బైక్‌ను ఎత్తుకెళ్లారని ఫిర్యాదు చేశాడన్నారు. సుదర్శన్ రాజీవ్ రహదారి డబుల్ బెడ్ రూమ్‌ల వద్ద ఉన్నాడని వచ్చిన సమాచారంతో సీఐ ఉపేందర్ సిబ్బందితో వెళ్లి పారిపోతున్న అతడిని పట్టుకున్నారు. పోలీసులు విచారించగా దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకొన్నాడన్నారు. నిందితుడి వద్ద నుంచి ఐదు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు.కేసు ఛేదనలో కీలకంగా వ్యవహరించిన పోలీసులను అభినందించి ఏసీపీ మధు నగదు రివార్డు అందజేశారు.

విద్యార్థులకు అవగాహన

బెజ్జంకి, ఫిబ్రవరి 22: మండల కేంద్రంలోని ఎల్లంపల్లి మోడల్‌స్కూల్‌లోని విద్యార్థులకు శనివారం వ్యక్తిత్వ వికాస నిపుణుడు సంపత్‌కుమార్, సైకాలజిస్ట్ రమాదేవి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంగీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారత ప్రభుత్వ రంగ సంస్థ

అసెట్ రికవరీ శాఖ
#249/3RT, 1వ అంతస్తు, మెయిన్ రోడ్, ఎస్.ఆర్.నగర్, హైదరాబాద్-500038.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

(సెక్